ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 28.08.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపటి నుంచి రెండు రోజుల పాటు ఉజ్బెకిస్థాన్ దేశంలోని తాష్కెంట్ నగరంలో పర్యటిస్తారు.

2. నేపాల్ లో సంభవించిన వరద కారణంగా 320 మంది భారతీయ పౌరుల ఆచూకీ తెలియలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

3.ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకం దేశవ్యాప్తంగా ప్రజలను సాధికారత వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తోందని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

**4.** ఒడిశా, బీహార్‌లలో రేపటి వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

---

**DAY PM UZBEKISTAN**

ఉజ్బెకిస్థాన్ దేశంలో రేపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. ఆయన తాష్కెంట్ నగరంలో రెండు రోజుల పాటు పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా, రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయేవ్‌తో ప్రధానమంత్రి ప్రతినిధి స్థాయి చర్చలు జరుపుతారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి తాష్కెంట్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్మారక చిహ్నాన్ని సందర్శించనున్నారు. అలాగే తాష్కెంట్ స్టేట్ యూనివర్శిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని కూడా ప్రధానమంత్రి సందర్శించనున్నారు.

**NSD**

**EVE - NEPAL - DEATH - TOLL**

నేపాల్, టిబెట్ ప్రాంతాల్లో సంభవించిన  ఆకస్మిక వరదల వల్ల మరణించిన వారి సంఖ్య 5 47కి చేరింది. ప్రవాహంలో కొట్టుకుపోయిన వారి మృతదేహాలు , ప్రాణాలతో బయటపడిన వారి కోసం సహాయక బృందాలు నదీ తీరాలు , నిర్జన ప్రాంతాలలో గాలింపు చర్యలు ముమ్మరం చేయగా , ఇంకా 1,545 మంది గల్లంతైనట్లు తెలుస్తోంది.  ప్రభావిత జిల్లాల నుంచి అధికారులు ఇప్పటికే 800 మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నైరుతి చైనాలో 5.1 తీవ్రతతో భూకంపం సంభవించడంతో మరిన్ని వరదలు వచ్చే ప్రమాదం ఉందనే ఆందోళనల నడుమ అధికారులు తాజాగా హెచ్చరికలు జారీ చేశారు.  త్రిశూలి ప్రాంతంలో నదీ నీటిమట్టం వేగంగా పెరుగుతుండటంతో స్థానికులను తక్షణమే ఇళ్లను ఖాళీ చేయాలని ఆదేశించారు.  భౌగోళిక పరిస్థితులు కఠినంగా ఉండటం, ప్రతికూల వాతావరణం నెలకొనడంతో సహాయక చర్యలకు తీవ్ర విఘాతం కలుగుతోంది.

NSD

**INDIA NEPAL FLASH FLOODS**

నేపాల్ లో సంభవించిన వరద కారణంగా 320 మంది భారతీయ పౌరుల ఆచూకీ తెలియలేదని  విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఇతర దేశాల పౌరసత్వం కలిగిన దాదాపు 100 మంది భారత సంతతి వ్యక్తుల ఆచూకీ కూడా తెలియలేదని ఆయన అన్నారు.  ఢిల్లీలో ఈరోజు మీడియా సమావేశంలో మాట్లాడిన రణధీర్ జైస్వాల్, త్రిశూలి-1 జలవిద్యుత్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 63 మంది భారతీయులను వరద ప్రభావిత ప్రాంతం నుంచి సురక్షితంగా రక్షించినట్లు వెల్లడించారు. చైనా వైపు చిక్కుకుపోయిన మరో 96 మంది భారతీయ పౌరులు సురక్షితంగా నేపాల్‌లోకి ప్రవేశించారని , వారిని తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతం నుంచి నిన్న కాట్మండు చేరుకున్న తమిళనాడుకు చెందిన 21 మంది భారతీయ పౌరులు ఈరోజు మధ్యాహ్నం న్యూఢిల్లీకి చేరుకున్నారని ఆయన వివరించారు.

**S/B రణధీర్ జైస్వాల్**

చైనా వైపు ఉన్న దాదాపు 400 మంది భారతీయ పౌరులు సురక్షితంగా ఉన్నారని , తమ కుటుంబాలతో సంప్రదింపుల్లోనే ఉన్నారని జైస్వాల్ తెలిపారు. వారిని సురక్షితంగా తరలించేందుకు బీజింగ్‌లోని భారత రాయబార కార్యాలయం స్థానిక అధికారులు , బృంద నాయకులు, ట్రావెల్ ఏజెంట్లతో సమన్వయం చేసుకుంటోందని అన్నారు. మరోవైపు నేపాల్‌కు భారత్ మానవతా దృక్పథంతో సహాయాన్ని మరింత వేగవంతం చేసింది. నేపాల్‌లో కొనసాగుతున్న సహాయ, రక్షణ చర్యలకు మద్దతుగా భారత్ 47 టన్నులకు పైగా అత్యవసర సహాయక సామగ్రిని పంపినట్లు జైస్వాల్ చెప్పారు.

**NSD**

**REV JAISHANKAR - PILIGRIMS**

కాగా, నేపాల్‌లోని వరద ప్రభావిత ప్రాంతంలో చిక్కుకుని , సురక్షితంగా బయటపడిన తమిళనాడుకు చెందిన 21 మంది యాత్రికుల బృందాన్ని కేంద్ర విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు న్యూఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రి సోషల్ మీడియా ద్వారా నేపాల్ ప్రభుత్వం , అక్కడ రక్షణ చర్యలు చేపట్టిన సైన్యానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే యాత్రికులు సురక్షితంగా భారత్ తిరిగి వచ్చేలా సహాయం అందించిన ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయాన్ని ఆయన అభినందించారు.

NSD

**REV PM-JANDHAN**

ప్రధానమంత్రి జన్ ధన్ యోజన గత 12 ఏళ్లలో విస్తరించి , విప్లవాత్మక ఫలితాలను అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ పథకం ఆర్థిక రంగాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడంలో, దేశవ్యాప్తంగా ప్రజలను సాధికారత వైపు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తోందని నరేంద్ర మోదీ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. ప్రధానమంత్రి జన్ ధన్ యోజన కింద ఇప్పటి వరకు 59 కోట్లకు పైగా ఖాతాలు తెరవగా , వాటిలోని మొత్తం డిపాజిట్లు 3.17 లక్షల కోట్ల రూపాయలకు చేరాయి.

NSD

**VP - R PRAGGNANANDHA**

గ్రాండ్‌మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద ప్రతిష్టాత్మక గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌ను గెలుచుకున్న తొలి భారతీయ ఆటగాడిగా నిలిచినందుకు ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ చారిత్రాత్మక విజయం ప్రజ్ఞానంద అసాధారణ ప్రతిభ , పట్టుదల, ప్రశాంతత, అత్యుత్తమ ప్రదర్శన సాధించాలనే నిరంతర తపనకు నిదర్శనమని ఉపరాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రజ్ఞానంద మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి , దేశానికి మరింత పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**NSD**

**VP -SCHOOL CHILDREN RAKHI**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఉపరాష్ట్రపతి భవన్‌లో పాఠశాల విద్యార్థులతో కలిసి రాఖాబంధన్ వేడుకలను జరుపుకున్నారు. రాఖాబంధన్ అనేది ప్రేమ , నమ్మకం, రక్షణలకు ప్రతీకగా నిలిచే ఒక అందమైన బంధమని ఈ సందర్భంగా ఆయన తన సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు.

NSD

## PM - MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 30వ తేదీ, ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 13 7 సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. తిరిగి రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున ప్రసారమవుతుంది.

NSD

న్యూఢిల్లీ:

భారత్-కువైట్ సంయుక్త రక్షణ కమిటీ (జేడీసీ) తొలి సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరిగింది. ఈ భేటీలో శిక్షణ, సైనిక విన్యాసాలు, మిలిటరీ మెడిసిన్, స్టాఫ్ టాక్స్, రక్షణ పరిశ్రమ, పరిశోధన-అభివృద్ధి వంటి వివిధ రంగాల్లో ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని మరింత విస్తరించుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. 2024 డిసెంబర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కువైట్ పర్యటన సందర్భంగా కుదిరిన రక్షణ సహకార ఒప్పందం (MoU) లక్ష్యాలను ఆచరణలో పెట్టేందుకు ఈ తొలి జేడీసీ సమావేశం ఎంతగానో తోడ్పడనుంది.

NSD

**GOVT - SUGAR**

దేశంలో చక్కెర కొరత ఏమీ లేదని , వినియోగదారులకు అందుబాటు ధరలలో చక్కెర లభించేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల మిల్లుల వద్ద చక్కెర ధరలు దాదాపు 20 శాతం మేర తగ్గాయని , రిటైల్ మార్కెట్‌లోనూ ధరలు తగ్గుముఖం పడుతున్నాయని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశీయ మార్కెట్‌లో కృత్రిమ కొరత ఏర్పడకుండా, సరుకు నిరంతరం అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టినట్లు పేర్కొంది. దేశవ్యాప్తంగా చక్కెర ధరలు, నిల్వలు, సరఫరా పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది.

NSD

**NORWAY KING DEAD, PM. - NORWAY KING**

నార్వే రాజు 89 సంవత్సరాల హెరాల్డ్-5 ఆస్లోలోని ఆసుపత్రిలో ఈరోజు కన్నుమూశారు. ఆయన కుమారుడు ప్రిన్స్ హాకోన్ నార్వే తదుపరి రాజుగా బాధ్యతలు చేపట్టనున్నారు.ఆయన మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర సంతాపం తెలిపారు. ఈ ఏడాది ప్రారంభంలో

నార్వే పర్యటన సందర్భంగా రాజు హెరాల్డ్‌తో జరిపిన సమావేశాన్ని సామాజిక మాధ్యమ వేదికగా గుర్తుచేసుకున్నారు.

NSD

**IMD WEATHER - DAY**

ఒడిశా, బీహార్‌లలో రేపటి వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (IMD) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. తూర్పు ఉత్తరప్రదేశ్ , ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, జార్ఖండ్, సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాలలో కూడా ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వచ్చే రెండ్రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. కర్ణాటక , తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో రేపటి వరకు ఇదే తరహా పరిస్థితులు కొనసాగే అవకాశం ఉంది.

NSD

బుడాపెస్ట్:

పిఎస్ఎ బుడాపెస్ట్ స్క్వాష్ ఓపెన్ ఫైనల్‌లో భారత క్రీడాకారుడు వేలవన్ సెంథిల్ కుమార్ ఈరాత్రి హంగేరీకి చెందిన బాలాజ్ ఫార్కాస్‌తో తలపడనున్నారు.

నిన్న రాత్రి జరిగిన సెమీఫైనల్లో స్వదేశీ ఆటగాడు వీర్ చోట్రానీపై 3-2 తేడాతో విజయం సాధించి వేలవన్ ఫైనల్‌కు చేరుకున్నారు.

NSD

-----------------------------------------------------------------------

PM - MANN KI BAAT

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM on Sunday. It will be the 137th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani

and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

<><>ANUPAM/1841

MEA-PM VISIT

Prime Minister Narendra Modi will be on a four-day visit to Uzbekistan and Kyrgyz Republic starting this Saturday. Addressing a press conference in New Delhi, External Affairs Ministry Secretary (West) Sibi George said that on the first leg of his visit, the Prime Minister will undertake a two-day State Visit to Tashkent, Uzbekistan at the invitation of the President of Uzbekistan Shavkat Mirziyoyev. During the visit, Mr Modi will hold delegation-level talks with President Mirziyoyev to further strengthen the strategic partnership between India and Uzbekistan. He informed that the two leaders will also review cooperation in trade and investment, defence, digital connectivity, energy, education and people-to-people domains and set the agenda for the road ahead.

[S/B- SIBI GEORGE]

From Tashkent, the Prime Minister will travel to Bishkek, Kyrgyzstan to participate in the 26th Shanghai Cooperation Organization (SCO) Summit on the 31st of this month at the invitation of the President of Kyrgyz Republic Sadyr Zhaparov. The Secretary noted that during the two-day visit, Prime Minister Modi will address the Summit where he will highlight India's priorities of Security, Connectivity and Opportunity at the forum. The Prime Minister is also scheduled to hold bilateral meetings with SCO leaders on the sidelines of the Summit. He will also attend the Opening Ceremony of the 6th World Nomad Games, a celebration of the rich cultural heritage of Central Asia. External Affairs Ministry said that the Summit marks the 25th anniversary of the Shanghai Cooperation Organization, of which India has been a full member since 2017.

[S/B- SIBI GEORGE]

<<<>> PRIYA/DIPENDRA/1649

SANJIO EP-I 28.08.2026

REV. JAISHANKAR-PILGRIMS

External Affairs Minister Dr S Jaishankar today met a group of 21 pilgrims belonging to Tamil Nadu in New Delhi who were rescued from Nepal. The pilgrims had arrived in Kathmandu from the flood-affected area yesterday and reached New Delhi this afternoon. In a social media post, Dr Jaishankar thanked the government of Nepal and its Army for the rescue efforts. He also appreciated the Indian Embassy in Kathmandu for facilitating their smooth return to India. Later talking to media, Dr Jaishankar said that the Government of India is working to support Nepal in the relief and rescue of people following the flash flood. The Minister said that he spoke to the Nepalese Foreign Minister this morning and offered a range of support.

BYTE-JASIHANKAR

<https://x.com/ANI/status/2093291803802042578?s=20>

<><>RISHU/ANAND/1737

SANJIO EP-I 28.08.2026

PM-NORWAY KING

Prime Minister Narendra Modi has expressed grief over the passing away of King Harald V of Norway. The Prime Minister recalled his meeting with King Harald V during his visit to Norway earlier this year. In a social media post, Mr Modi said that he was deeply touched by his warmth and profound sense of service to the nation. He also conveyed condolences to the Royal Family and the people of Norway.

<><>RISHU/DIPENDRA/1650 HRS

SANJIO EP-II 28.08.2026

NORWAY-KING- DEAD

Norway’s King Harald V died today at 89 at a hospital in Oslo. Europe’s oldest monarch Harald became king in 1991 after the death of his father, King Olav V, and was widely popular for modernising the monarchy. He spent part of his childhood in exile in the United States after Nazi Germany invaded Norway during World War II. His son, Crown Prince

Haakon, succeeds him as king.

<<<>>> JPG/PTI/1716

SANJIO EP-II 28-08-26

REV EVE NEPAL DAETH TOLL

The death toll from devastating flash floods in Nepal and Tibet has risen to 547, with 1,545 people still missing, as rescue teams search riverbanks and isolated settlements for survivors and bodies swept downstream.Authorities have evacuated more than 800 people from affected districts and issued fresh warnings after a magnitude 5.1 earthquake struck southwestern China, raising fears of further flooding. A newly formed barrier lake near the source of the Bhote Koshi river system and a reported breach of a water dam on the Tibet side has heightened concerns of another surge. Residents in the Trishuli area were ordered to evacuate as river levels rose, while road construction between Trishuli and Rasuwa was suspended and heavy machinery withdrawn.Residents have reported losing homes, shops and belongings as floodwaters swept through the Trishuli and Dhobi river areas. Rescue operations remain difficult because of rugged terrain and adverse weather.

<<<>>> JPG/PTI/1803

SANJIO EP-I 28.08.2026

INDIA - NEPAL FLASH FLOOD

External Affairs Ministry spokesperson Randhir Jaiswal said that 320 Indian nationals remain uncontactable or are reportedly missing following the flash flood tragedy on Wednesday. He said, around 100 people of Indian origin, holding other nationalities also remain uncontactable. Addressing the media in New Delhi today, Mr Jaiswal said that 63 Indian nationals working at the Trishuli-1 Hydropower Project were rescued from the affected area. He said, another 96 Indian nationals who were stranded on the Chinese side have safely crossed into Nepal by land and efforts are underway to evacuate them. Mr Jaiswal informed the media that twenty-one Indian nationals from Tamil Nadu, who had arrived in Kathmandu from the flood-affected area yesterday, have reached New Delhi this afternoon.

(Byte - Randhir Jaiswal)

On the Chinese side, Mr Jaiswal said that around 400 Indian nationals are safe and in contact with their families. He said, the Indian Embassy in

Beijing is coordinating with local authorities, team leaders and travel agents to facilitate their evacuation. Meanwhile, India has stepped up humanitarian assistance to Nepal. Mr Jaiswal said that India has sent more than 47 tonnes of emergency relief supplies aimed at supporting Nepal's ongoing rescue and relief operations. He informed that a third relief flight is expected to depart this evening, carrying around 13 tonnes of essential supplies, including portable generator sets, food, water purification tablets and medicines. <><>DIPENDRA/ANAND/1631

SANJIO EP-I 28.08.2026

GOVT - SUGAR

The Government has said that there is no shortage of sugar in the country and all necessary measures will be taken for adequate availability of sugar at reasonable prices. Consumer Affairs Ministry said that ex-mill sugar prices have declined by around 20 per cent in recent days, while retail sugar prices have also started coming down. The Ministry said, it has taken a series of proactive measures to ensure adequate availability of sugar and prevent artificial tightening of supplies in the domestic market. The Government has been closely monitoring sugar prices, stocks and movement across the country. Government has decided to introduce a fortnightly sugar allocation system from next month, replacing the existing monthly quota system to ensure that sugar reaches the market in a timely manner. Under the fortnightly quota, sugar mills will be required to sell at least 40 per cent of the allocation in the first week and remaining quantity in the succeeding week. The Ministry said, sugarcane crushing for the new season will commence from 15th October and it is expected that more than 10 lakh tonnes of sugar will be produced during the month. The Government has also permitted sugar mills to sell sugar produced during October without restriction, ensuring that new-season production becomes available in the domestic market at the earliest. Sugar production is expected to be around 45 Lakh tonnes in November, providing substantial additional supplies for domestic consumption.

<><>DIPENDRA/ANAND/1629

BISHAL EP-I 28.08.2026

PRIP SCHEME-APPLICATIONS

The Department of Pharmaceuticals has announced the second call for applications under the Promotion of Research and Innovation in Pharma and MedTech (PRIP) Scheme. The Ministry of Chemicals and Fertilizers today said that the scheme with a financial outlay of five thousand crore rupees aims to strengthen India's Pharma and MedTech research and development ecosystem by supporting startups, MSMEs, and large companies to leapfrog up the innovation value chain. Applications are invited across two tracks which are early stage and later stage. The Ministry said that the Application forms and supporting guidance are available on the PRIP portal.<><>SAUMYA/BHANU/1429 HRS

BISHAL DP-I 28.08.2026

VP-SCHOOL CHILDREN RAKHI

Vice President C P Radhakrishnan today celebrated Raksha Bandhan with school children at Uprashtrapati Bhavan. In a social media post, Mr Radhakrishnan said that Raksha Bandhan symbolises the beautiful bond of love, trust and protection. <><>SAUMYA/BHANU/1226 HRS

BISHAL DP-I 28.08.2026

IMD WEATHER-DAY

The India Meteorological Department (IMD) has issued an orange color warning for heavy to very heavy rainfall over Odisha and Bihar till tomorrow. Heavy rainfall is also likely to prevail over Eastern Uttar Pradesh, Chhattisgarh, Eastern Madhya Pradesh, Jharkhand, Sub Himalayan West Bengal and North Eastern states of the country today. IMD said that thunderstorms accompanied with lightning and gusty winds are expected over Andaman and Nicobar Islands, Andhra Pradesh and Odisha during the next two days. Similar conditions are also likely to prevail over Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal till tomorrow. The Weather Department has also advised fishermen not to venture into parts of South-West Arabian Sea and South-West Bay of Bengal till 1st of September.

<><>SAUMYA/BHANU/1307 HRS

BISHAL DP-I 28.08.2026

VP- R PRAGGNANANDHAA

Vice President C P Radhakrishnan has congratulated Grandmaster R Praggnanandhaa on becoming the first Indian player to win the prestigious Grand Chess Tour title. In a social media post, Mr Radhakrishnan said that this historic triumph is a testament to Praggnanandhaa’s exceptional talent, determination, composure and relentless pursuit of excellence. He said that Praggnanandhaa’s remarkable achievement once again showcases the growing stature of Indian chess on the world stage. The Vice President also wished him continued success in scaling greater heights and bringing many more laurels to the nation.<><>SAUMYA/BHANU/1323 HRS

BISHAL DP-I 28.08.2026

REV PM - JANDHAN

Prime Minister Narendra Modi has said that the Jan Dhan Yojana has delivered unprecedented scale and transformative outcomes, with an unparalleled impact in the last 12 years. In a social media post, Mr Modi said that Jan Dhan Yojana is playing a significant role in advancing financial inclusion and empowering people across the country. Under the Pradhan Mantri Jan Dhan Yojana, more than 59 crore accounts have been opened so far, with total deposits amounting to three lakh 17 thousand crore rupees. The scheme was launched by Prime Minister Modi on this day in 2014. As the world’s largest financial inclusion initiative, the scheme continues to redefine access to banking for all Indians. Under the scheme 78 per cent of the accounts have been opened in rural or semi-urban areas, and approximately 56 per cent of accounts are owned by women.

<><>DIPENDRA/1225

SANJIO EP-II 28.08.2026

EVE SQUASH - BUDAPEST OPEN

India’s Velavan Senthilkumar will take on Hungary’s Balázs Farkas in the final of the PSA Budapest Squash Open tonight. Velavan stormed into the title clash with a thrilling 3-2 victory over compatriot Veer Chotrani in the semifinals last night. Farkas, the local favorite and World No. 55, booked his place in the final with a straight-games 3-0 victory over Egypt’s Moustafa Elsirty. <<<>>> JPG/CB/NET/1732